01ATP15F_01ATP15F.qxd 15-04-2025 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా

## - తలుపుల మండల కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్





కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, సమావేశానికి హాజరైన కార్యకర్తలు నాయకులు

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండి ఎన్నికల్లో అభ్యర్థులు గెలవడానికి అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సివిఆర్ ఫంక్షన్ హాల్‌లో తలుపుల మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ కోసం తాము అహర్నిశలు కృషి చేశామని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమను నాయకులు విస్మరిస్తున్నారని, పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కష్ట కాలంలో పని చేసిన తమను పట్టించుకోకుండా ఎన్నికల ముందు వైసిపి నాయకులు పార్టీలోకి వచ్చిన వారికి అండగా నిలుస్తున్నారని, వారి పనులు చేస్తుంటే తాము గ్రామాల్లో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని కార్యకర్తలు ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులకు ఎన్నికలు వచ్చే ముందు కార్యకర్తలు గుర్తుంటారని, తీరా అధికారంలోకి వచ్చాక తాము ఎవరా అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీకి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తూ కార్యకర్తలపై పెత్తనాన్ని చలాయిస్తున్న నాయకులపై దృష్టిసారించాలని కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని పార్టీలో ఎంతటి ఉన్నత పదవి అలంకరించిన కార్యకర్త అయినా సమానమే అన్నారు. ప్రజల్లో పార్టీకి మంచి పేరు ప్రఖ్యాతలు ఉంటేనే ప్రభుత్వంలోకి వస్తామని పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలతోపాటు కార్యకర్తలు, నాయకులు అందరూ భాగుంటారన్నారు. కార్యకర్తల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించనని త్వరలో జరిగే మహానాడు లోపలే కమిటీలు మార్చేందుకు కూడా వెనుకడుగు వేయనని హెచ్చరించారు. కష్ట కాలంలో పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత నాయకులదే అన్నారు. మండలాల్లోనే గ్రామస్థాయిలో కార్యకర్తలు అందరూ కలిసి సమస్యలను నిరంతరం మాట్లాడుకుని అక్కడికక్కడే పరిష్కరించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో ఇప్పటి వరకు ఎన్నిసార్లు బూత్ క మిటీ సమావేశాలు నిర్వహించారోచెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కనీసం బూత్ కమిటీ సభ్యులను తనకు పరిచయం చేసేందుకు మీకు సమయం లేదని అధికారం చెలాయించడం తప్పా పనులను మాత్రం చేయడం లేదని నాయకులకు అక్షింతలు వేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పలు మార్లు నియోజక వర్గస్థాయిలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించామని, నాయకులు మండలాల్లో ఎన్నిసార్లు కార్యకర్తల సమావేశాలు నిర్వహించాంటూ ఎమ్మెల్యే ప్రశ్నించడంతో నాయకులు సమాధానంచెప్పలేక నీళ్లు నమిలారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎవరూ రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేదని వారు ఎమ్మెమల్యేలుగా ఉన్నప్పుడు కాంట్రాక్టు పనులంతా వారే చేసి చివరికి ఉపాధిహామీ పథకంలో కూడా పర్సెంటేజీలు తీసుకోవడంతో రెండోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం రాలేదన్నారు. 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో ఏ నాయకుని సత్తా ఏమిటో తనకు తెలుసన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన 10 నెలల కాలంలోనే నియోజకవర్గానికి వచి ్చన కాంట్రాక్టు పనులన్నీ పార్టీ వారికే ఇచ్చానన్నారు. 20ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు భరించానని, ఏనాడూ కార్యకర్తలను విస్మరించలేదన్నారు. కష్టపడ్డ కార్యకర్తల గౌరవాన్నినిలుపుతూ పదవి ఉన్నా లేకున్నా, కార్యకర్తలకు అండగా ఉన్నానన్నారు. బాధ్యత యుతమైన పదవిలో ఉన్న నాయకులు, కార్యకర్తలను విస్మరించి గ్రూపులు చేస్తే సహించేది లేదని పార్టీకి నష్టం కలిగించే విధంగా చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. పార్టీలో వ్యక్తిగత అభిప్రాయాలకు అవకాశం లేదని, సమిష్టిగా కలిసి పని చేస్తే పార్టీలతోపాటు ప్రజలకు ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. పైసలు ఉంటేనే రాజకీయం కాదని, పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రజల నమ్మకమే బలమన్నారు. నిస్వార్థంగా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యత తనదని ఎమ్మెల్యే కార్యకర్తలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తానే స్వయంగా పర్యటించి స్వయంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని ప్రతి కార్యకర్త సైనికుల్లాగ పని చేసి పార్టీని బలోపేతం చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తలుపుల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటనపై పోలీసులు ఫోకస్

- హెలీక్యాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినడంపై పోలీసు బృందాలు విచారణ
- పైలెట్, కోపైలెట్‌కు నోటీసులు ఇచ్చిన సికెపల్లి పోలీసులు
- నేడు న్యాయ వాదుల సమక్షంలో విచారణకు రానున్న పైలెట్లు
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు



కుంటిమద్దిలో వైఎస్.జగన్ హెలీక్యాప్టర్‌ను చుట్టు ముట్టిన వైఎస్ఆర్‌సిపి నాయకులు (ఫైల్‌ఫోటో)



జనం మధ్యలో ఇరుక్కున్న వైఎస్.జగన్ (ఫైల్‌ఫోటో)

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో**

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి ఈ నెల 8వ తేదిన హెలీక్యాప్టర్‌లో వచ్చినప్పుడు కుంటిమద్ది హెలీప్యాడ్‌లో జరిగిన సంఘటనలపై సికెపల్లి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కుంటిమద్ది హెలీప్యాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివరణ ఇవ్వాలంటూ పైలెట్ అనిల్‌కుమార్‌తోపాటు కో పైలెట్ శ్రయాజ్ జైన్‌కు సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. జిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కూడా నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదిన విచారణకు రావాలని 161 సిఆర్‌పిసి కింద సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కుంటిమద్దిలోని హెలీప్యాడ్‌లో హెలీక్యాప్టర్‌కు సంబంధించిన విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలీక్యాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైఎస్.జగన్ పర్యటన తర్వాత కుంటిమద్ది నుంచి హెలీక్యాప్టర్‌ను డెస్టినేషన్ పాయింట్‌కు తీసుకెళ్లకుండా హెలీక్యాప్టర్‌ను ఎక్కడకు తీసుకెళ్లారన్న కోణంలో కూడా పోలీసులు విచారించనున్నట్లు సమాచారం. బెంగుళూరు జక్కూర్‌లోని ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ కుంటిమద్దికి వచ్చినట్లు తెలుస్తోంది. కుంటిమద్ది నుంచి జక్కూర్‌కు మళ్లీ వెళ్లలేదని పోలీసుల అనుమానం. అదే విధంగా కుంటిమద్దిలో హెలీక్యాప్టర్ దిగేందుకు పోలీసుల అనుమతి తీసుకోలేదని కూడా పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో హెలీక్యాప్టర్‌కు సంబంధించి జిప్సన్‌ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాత్రం సరిగా స్పందించలేదని, తామంతా ఏవియేషన్ అధికారుల సూచనల మేరకు హెలీక్యాప్టర్ ల్యాండింగ్ డెస్టినేషన్ ఉంటుందని, తాము పక్కాగా నిబంధనలను పాటిస్తామని ఆ సంస్థ అధికారులు చెబుతున్నట్లు తెలియవచి ్చంది. హెలీక్యాప్టర్‌లో విండ్ షీల్డ్ దెబ్బతిన్న తర్వాత వివిపిలను తీసుకుని వెళ్ల కూడదని తామైతే వెళ్లవచ్చని చెప్పడం ద్వారానే వైఎస్.జగన్ రోడ్డు మార్గాన వెళ్లారని, పైలెట్ల సూచనల మేరకే ఆ విధంగా ప్రయాణంలో మార్పు జరిగిందని, వైసిపి నాయకులు చెబుతున్నారు. అయితే తిరుగు ప్రయాణంలో హెలీక్యాప్టర్‌లో వెళ్లకుండా రోడ్డు మార్గంలో వైఎస్.జగన్ వెళ్లాలని ముందస్తుగానే వైసిపి నాయకుల్లో చర్చ జరిగిందని, ఆ విధంగా నిర్ణయం మేరకు రోడ్డు మార్గాన జగన్ వెళ్లారని, నిందను కూటమి ప్రభుత్వంపైన వేసేందుకే చేసి హెలీక్యాప్టర్‌పైన, పోలీసులపైన దాడి చేసిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఆరోజు సంఘటనకు సంబంధించి వీడియోలను చూసే పనిలో పోలీసు అధికారులు ఉన్నారు. ఈ సంఘటనలో వైసిపి నాయకులు రెచ్చగొట్టారా, అభిమానంతో ముందుకొచ్చారా పూర్తి కారణాలను తెలుసుకునే పనిలో పోలీసు అధికారులు విచారణ చేస్తున్నారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై ఇప్పటికే రామగిరి పోలీసులు ఈ సంఘటనకు సంబంధించి నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ప్రకాష్‌రెడ్డి వైసిపి కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టడం వల్లే హెలీప్యాడ్ వద్ద పోలీసులపై దాడి జరిగిందని, హెలీప్యాడ్‌లోకి నాయకులు చొచ్చుకొచ్చి





పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్ జగన్ (ఫైల్‌ఫోటో)
పాపిరెడ్డిపల్లిలో వైసిపి అధినేత జగన్ పాత్రికేయులతో మాట్లాడుతున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

వైసిపి ముందస్తు స్కెచ్ అని టిడిపి నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనా హెలీక్యాప్టర్ పైలెట్, కో పైలెట్‌లను శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు విచారిస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈ నెల 8వ తేదిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హెలీక్యాప్టర్‌లో వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బెంగుళూరు నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో వచ్చిన వైఎస్.జగన్ రామగిరి మండలంలోని కుంటిమద్ది వద్ద హెలీప్యాడ్‌లో హెలీక్యాప్టర్‌ను ల్యాండ్ చేసిన సందర్భంగా వైసిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హెలీప్యాడ్‌వద్దకు చొచ్చుకొచ్చి హెలీక్యాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినడంతో వైఎస్.జగన్ తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గాన వెళ్లారు. వైసిపి నాయకులు రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన జరిగిందని టిడిపి వారు చెబుతుండగా, అభిమానులు అత్యుస్తాహంతో చొచ్చుకొచ్చారని అదే పనిగా రెచ్చగొట్టలేదని వైసిపి నాయకులు చెబుతున్నారన్నారు. ఈ సంఘటనపై సత్యసాయి జిల్లా పోలీసులు కేసులు నమోదు అంతరాయం కలిగించారు, తదితర ఆరోపణలతో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపైన పోలీసులు ఇప్పటికే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇంకా రాబోయే రోజుల్లో వైఎస్ జగన్ పర్యటనలో హెలీప్యాడ్ వద్ద జరిగిన తోపులాట, వైసిపి కార్యకర్తల హంగామాపై వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించి, రెచ్చగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలన్న ఆలోచనలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు ఉన్నట్లుతెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎవరిపైన కేసులు నమోదు చేస్తారన్నది చర్చనీయాంశంగా ఉంది. ఇందులో భాగంగా పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలియవచ్చింది. కొందరు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా, మంగళవారం వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటన రోజు కుంటిమద్దిలో హెలీప్యాడ్ వద్ద జరిగిన సంఘటనపై విచారణకు పైలెట్, కో పైలెట్ సికెపల్లికి వస్తుండటం, న్యాయవాదుల సమక్షంలో విచారణ జరుగుతుండటంతో పైలెట్లు ఏం చెబుతారన్నది పోలీసులు ఏం ప్రశ్నలు వేస్తారన్నది ఆసక్తి కరంగా ఉంది.

# పెన్షన్ పంపిణీలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారులను గౌరవిస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని, అలాగే పంపిణీ విషయంలో ఎలాంటి అవినీతికి, అక్రమాలకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని ఎన్‌టిఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొనే పెన్షన్ పంపిణీ సిబ్బందితో ఐవిఆర్ఎస్ సంబంధించి ఆవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారికి దిశ, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ప్రతిష్టాత్మకంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపడుతోందని దీనిని మరింత నాణ్యతతో, నిబద్ధతతో, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లాలో రూరల్ 31, అర్బన్ 6 మండలాల్లో 5671 మంది పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ పనిచేసున్నారని, వీరు ప్రతినెల 2,81,588 మంది పెన్షన్ దారులకు నెలకు 124.73 కోట్లు లబ్ధిదారులకు ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతోందని దీనిని మరింత పారదర్శకంగా లబ్ధిదారులకు చేరే విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారులకు నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడటం జరుగుతుందని, వారి అభిప్రాయాలను సేకరించడం జరుగుతున్నదన్నారు. పెన్షన్ల పంపిణీలో అవినీతి పాల్పడినా, వారి ఇంటి వద్దకు వెళ్లకుండా వారిని పిలిపించుకొని పెన్షన్ పంపిణీ చేసినా, అమర్యాదగా వారితో ప్రవర్తించిన అటువంటి వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారునికి నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతున్నదని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, డిపిఎం సత్యనారాయణ, ఏపి అజంతుల్లా, పెన్షన్ పంపిణీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# నెలాఖరు వరకు 50శాతం వడ్డీ రాయితీ చెల్లించవచ్చు

## - మొండి బకాయిదారులకు ప్రభుత్వం ఊరట కల్పిస్తూ జిఓ జారీ

## - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బాలస్వామి విజ్ఞప్తి

**అనంతపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా పన్ను చెల్లించకుండా వున్న మొండిబకాయిదారులకు 50శాతం వడ్డీ రాయితీ కల్పిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఈ నెలాఖరు వరకు అవకాశం కల్పిస్తూ జిఓ జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, గత నెలలో 2024-25 (మార్చి 31) ఆర్థిక సంవత్సరానికి దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించకుండా వున్నవారికి పూర్తిస్థాయి మొత్తాన్ని చెల్లిస్తే వడ్డీలో 50శాతం రాయితీ కల్పిస్తూ మార్చి 31 వరకు గడవు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ అవకాశాన్ని నగర ప్రజలు భారీగా సద్వినియోగం చేసుకుని మార్చి నెలలోనే రూ.14కోట్లు పైగా పన్నులు చెల్లించారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరం మొత్తానికి దాదాపు రూ.40కోట్లు వసూలై గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డుస్థాయిలో వసూలు శాతాన్ని నగరపాలక సంస్థ అధిగమించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో మరోసారి ప్రభుత్వం 50శాతం వడ్డీ రాయితీ కల్పిస్తూ ఈ నెలాఖరు వరకు పెండింగ్ పన్ను బకాయిదారులకు జిఓ జారీ చేస్తూ అవకాశం కల్పించింది. దీనిని నగరప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బాలస్వామి విజ్ఞప్తి చేశారు. అయితే గత అర్థిక సంవత్సరం అంటే మార్చి 31వరకు పూర్తిస్థాయి పన్ను చెల్లించినవారికి మాత్రమే ఈ వెసులుబాటు వడ్డీ రాయితీ దక్కుతుంది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఏడాది పన్ను ఒకేసారి చెల్లించేవారికి 5శాతం పన్ను రాయితీ కల్పిస్తూ ఈ నెలలో జిఓ జారీ చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ అవకాశాన్ని సైతం నగర ప్రజలు అనూహ్యంగా సద్వినియోగం చేసుకుంటున్నారు. కేవలం 6రోజుల్లో రూ.5కోట్లు పన్నులు వసూలైంది. అయితే గతంలో పెండింగ్ వున్నవారికి సైతం ఈ ఆర్థిక సంవత్సరం పన్ను కూడా కలిపి వచ్చి వుంటుంది. అయితే గత మార్చి 31వరకు వున్న మొత్తాన్ని చెల్లిస్తే 50శాతం వడ్డీ మాఫీ అవుతుంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన పన్నుకు 5శాతం రాయితీ కూడా వర్తిస్తుంది. గతనెలలో తక్కువగడువు వున్నందున ఆర్థిక వనరులు సమకూర్చుకోలేకపో యిన వారు ఈ నెలాఖరు వరకు చెల్లించడానికి ప్రస్తుతం జిఓ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ జిఓల మేరకు నగరప్రజల్లో అవగాహన కల్పించి పన్నులు వసూలు చేసేందుకు కమిషనర్ బాలస్వామి, సంబంధిత రెవెన్యూ అధికారులు, బిల్‌కలెక్టర్లు (అడ్మిన్) లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లేందుకు రూపకల్పన చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే ప్రతి రోజూ పన్నుల వసూలు క్రమ క్రమంగా పెరుగుతోంది. ఈ నెలలో కల్పించిన 5శాతం రాయితీకి కేవలం ఒక మంగళవారం మాత్రమే కోటి రూపాయలు అధిగమించిందంటే మనకు స్పందన ఎలా వుందో స్పష్టంగా అర్థమౌతుంది. ఇదేతరహాలో 50శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దీర్ఘకాలిక బకాయి వున్నవారి జాబితాతో రెవెన్యూ యంత్రాంగం సచివాలయ సిబ్బందితో కలిసి వారి ఇళ్లవద్దకు వెళ్లి అవగాహన కల్పించి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రెవెన్యూ అధికారులు, కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టినప్పటికీ సమిష్టి కృషితో అనతి కాలంలో గత ఆర్థిక సంవత్సరాల్లో కంటే అత్యధికంగా పన్ను వసూలు చేసి ఇటు ఉన్నతాధికారుల్లో అటు ప్రభుత్వం దృష్టిలో తమ విధుల్లో అంకితభావాన్ని చాటుకున్నారని ఎంతైనా చెప్పవచ్చు.



కమిషనర్ బాలస్వామి

# డాక్టర్, అసిస్టెంట్‌ల మధ్య కోల్డ్ వార్

- డ్యూటీ వివాదం ఎంక్వయిరీ నాడు ట్విస్ట్
- డాక్టర్ వేధిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు విచారణ
- అంతలోనే ఆసుపత్రిలోనే మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఫిర్యాదుదారురాలు రాధమ్మ
- గోరంట్ల ఆసుపత్రిలో శవ పరీక్షలే లేవు
- 3 ఏళ్లుగా పోస్టుమార్టం అసిస్టెంట్ పోస్టులో రాధమ్మ..!!
- విధులు సక్రమంగా నిర్వహించ మంటే వేదిస్తున్నారని, భర్త మెడికల్ ఆఫీసర్ పై బూతులు తిడుతున్నాడని పోలీస్ లకు పిర్యాదు
- మెడికల్ ఆఫీసర్ పోస్టుమార్టం అసిస్టెంట్ మధ్య వివాదం
- డిసీహెచ్‌ఎస్, డిఎం అండ్ హెచ్‌ఓ విచారణ



గోరంట్ల ఆసుపత్రి ఫైల్ ఫోటో

**గోరంట్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణం లోని సి హెచ్ సీ నందు విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్ మరియు పోస్టుమార్టం అసిస్టెంట్ రాధమ్మ మధ్య డ్యూటీ విషయంలో కొన్ని రోజులుగా వివాదం నడుస్తోంది, అయితే ఒక సందర్భంలో మెడికల్ ఆఫీసర్ పై ఆమె భర్త నరేంద్ర వ్యక్తిగతంగా దుర్భాషలాడటంతో మెడికల్ ఆఫీసర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, అలాగే డ్యూటీ కి సక్రమంగా రావడం లేదని, మందలించి నందుకు తమపై దూషణలకు దిగడం లాంటివి చేస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు, దీంతో డి అండ్ హెచ్ ఓ ఫైరోజ్ బేగం, మరియు డీసీ హెచ్ ఓ తిప్పేంద్ర నాయక్ లు మంగళ వారం గోరంట్ల సిహెచ్ సికి వచ్చి వేర్వేరుగా విచారణ చేపట్టారు, అయితే ఆమెను జిల్లా కార్యాలయానికి సరెండర్ చేయాలని మెడికల్ ఆఫీసర్ కి వారు ఆదేశించి వెళ్లినట్లు డాక్టర్ లు తెలిపారు, అయితే రాధమ్మ సోషల్ మీడియాలో వైద్యాధికారి తనను వేధిస్తున్నాడని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారని వీడియో ద్వారా వైరల్ చేసిందని తనను మానసికంగా ఇబ్బందులు గురిచేస్తోందని వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ప్రధానంగా గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ( శవ పరీక్షల ) విభాగం లేనప్పటికీ ఆవిభాగంలో అసిస్టెంట్ పోస్టులో గత మూడు సంవత్సరాలుగా రాధమ్మ అనే ఉద్యోగి విధులు నిర్వహిస్తుండడం, లేని పోస్టులో మూడేళ్లుగా ఉద్యోగి పని చేయడం తీవ్ర చర్చినియాంసంగా మారడం విశేషం. దీనికి తోడు ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ మరియు పోస్ట్ మాస్టం అసిస్టెంట్ ల మధ్య విధి నిర్వహణ సంబంధించిన విషయంపై వివాదం చోటు చేసుకోవడం పోలీసులకు ఫిర్యాదు చేయడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే మంగళవారం జరిగిన డి ఎం హెచ్ ఓ విచారణలో ఫిర్యాదు చేసిన ఉద్యోగుపై జరిగిన విచారణ బట్టి ఆమెను జిల్లా కేంద్రానికి సరెండర్ చేసే విధంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

02ATP27_02ATP27.qxd 15-04-2025 PM 10:42 Page 1



## వడ్డీ కట్టించుకోని రైతులకు రుణాలు రెన్యూవల్ చేయాలి

### బ్యాంకు వద్ద రైతుల నిరసన

**శెట్టూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



బ్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న రైతన్నలు

మండలంలోని ములకలేడు గ్రామంలో యూనియన్ బ్యాంక్ లో వడ్డీ కట్టించుకొని క్రాప్‌లోన్ రెన్యువల్ చేసుకోవాలని భారీ సంఖ్యలో రైతులు బ్యాంక్ వద్ద నిరసనకు దిగారు. వారికి అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. పలు డిమాండ్లను బ్యాంకు మేనేజర్ విన్నవించారు. స్పందించిన మేనేజర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీఇవ్వడం జరిగింది. ఇందులోభాగంగా అన్నిపార్టీల నాయకులు టీడీపి పార్లమెంట్ అధికార ప్రతినిధి, రామరాజు, మండల కన్వీనర్, తిప్పేస్వామి, ములకలేడు సర్పంచ్, లక్ష్మీ నాగరాజు, ములకలేడు ఎంపీటీసీ, జివిల్ లింగప్ప, తిప్పనపల్లి సర్పంచ్, గంగన్న, బొమ్మయ్య, మాజీ సర్పంచ్ గోవిందప్ప,మాజీ డీలర్, డిడిమూర్తి,ఐటీడీపీ. మండల కన్వీనర్ నరసింహమూర్తి సీనియర్ నాయకులు, రుద్రమణి, లింగారెడ్డి, నరసింహులు, బాబుసాబ్, సిద్ధ రెడ్డి,శ్రీ. రాజశేఖర్, గంటయ్య దొడ్డిఈరన్న, ముచ్చర్లపల్లి హనుమంతరాయుడు, మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## రైతుల కష్టాలు బ్యాంకర్లకు పట్టవా...?

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



బ్యాంకు ముందు నిరసన తెలుపుతున్న రైతులు

మండలంలోని వేపలపర్తి గ్రామంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ తీరును నిరసిస్తూ యూనియన్ బ్యాంక్ పరిధిలోనే రైతులు బ్యాంక్ ముందు నిరసన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులకు అనుగుణంగా రెన్యువల్ చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్త నిబంధనలను తెరపైకి తెస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు రైతులకు అనుగుణంగా రెన్యువల్ ప్రక్రియను కొనసాగించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న అప్పులను అసలు వడ్డీతో సహా రివాల్ చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ రైతులకు చెప్పడంతో రైతులు మండిపడ్డారు రైతులకు తీసుకున్న అప్పులకు వడ్డీ కట్టించుకుని రుణాలు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు అసలు వడ్డీతో రెన్యువల్ చేసుకుంటే డబ్బులు లేక బ్రోకర్ల దగ్గర రైతుల వడ్డీకి తెచ్చుకొని నష్టపోతున్నారని వాపోయారు ఈ కార్యక్రమంలో మండలవ్యాప్తంగా ఉన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ముగిసిన కువ్వాడమ్మ జాతర

**బ్రహ్మ సముద్ర.ఏప్రిల్ 15. ప్రభాతవార్త**



గావు కార్యక్రమమును తిలకిస్తున్న ప్రజలు

మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామము నందు కన్నుల పండుగగా జరిగింది చుట్టుపక్కల గ్రామాల నుండి అమ్మవారి జాతర తిలకించడానికి ప్రజలు విరివిగా వచ్చి ఆమావారిని విశేష పూలతో పూజించి మొక్కులు తీర్చుకొన్నారు. సోమవారం గావుకర్యక్రమంతో జాతరముగిసింది ఎ ఇంటచూచిన బంధువులతో కిటకిట లాడింది.

## ఆలయంలో హుండీ చోరీ

**గుత్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



హుండీ చోరికి గురైన దృశ్యం

మండలంలోని కరడికొండ గ్రామ సమీపంలో వున్న శ్రీ నరసింహస్వామి దేవస్థానంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని అగంతకులు ఆలయంలో చొరబడి హుండీని ధ్వంసం చేసి దాదాపు 20 వేల రూపాయల మేర నగదును అపహరించారు. ఈ మేరకు దేవస్థానం కమిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## ఘనంగా దండు మారమ్మ జాతర

**గుత్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



దండు మారమ్మ మూలవిరాట్టు

గుత్తి పట్టణంలోని అమృత థియేటర్ వెనుక వున్న దలితవాడలో మంగళవారం దండు మారమ్మ తల్లి జాతర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు బోనాల సమర్పించారు. అదేవిధంగా సుంకులమ్మ, కుంటెమ్మ, తదితర గ్రామదేవతలకు జాతర నిర్వహించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించొద్దు

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ నుంచి వేరు చేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని మున్సిపల్ వర్కర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు ప్రాణాలకు తెగించి ఎప్పటికైనా తమను పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తిస్తుందని గత 25 ఏళ్లగా పని చేస్తున్నారన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం తాము అధికారంలోకివస్తే పర్మనెంట్ చేస్తామని హామీఇచ్చి తరువాత పట్టించుకోలేదన్నారు. అయితే ఆప్కాస్ కిందకు కార్మికులను తీసుకురావడంతో కార్మికులకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని చూస్తుందన్నారు. ఇదే జరిగితే కార్మికుల బ్రతుకులు బానిస బతుకుల అవుతాయన్నారు. ప్రతి కార్మికునికి రిటైర్మెంట్ సదుపాయాలు కల్పించడంతోపాటు ఆ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింలు, నాగార్జున, నారాయణ, రామయ్య, పెద్దన్న, నాగరాజు, సద్దాం, సరోజ, నారాయణమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



కమీషనర్ కు వినతిపత్రం ఇస్తున్న కార్మిక నాయకులు

## నీటి సరఫరాలో సమస్యలకు పరిష్కారం



నీటి సరఫరాను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, వీరయ్య, కమిషనర్, అధికారులు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురానికి నీటి సరఫరా లో సమస్యలను పరిష్కరించాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు గొల్లపల్లి రిజర్వాయర్ వెంకటాపురం తండా కొల్లకుంట దగ్గర ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వేసవికాలం మొదలైనందున పట్టణ ప్రజలకు నేటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురానికి నీటి సరఫరాలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని దానికి కావాల్సిన వాటిని సమకూర్చడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురానికి 9 ఎంఎల్డి నుండి 10 ఎంఎల్డి వరకు నీరు సరఫరా జరుగుతోందని ఫిల్టర్ బెడ్స్ శుద్ధి యంత్రాలు మరియు మోటార్లను మరమ్మతులు చేపించి నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌డి డాన్స్ స్టూడియో లోగో ఆవిష్కరణ

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**




లోగోను ఆవిష్కరిస్తున్న డిఎస్పీ రవిబాబు.

కళ్యాణదుర్గంలో ఎస్ఆర్‌డి డాన్స్ స్టూడియో లోగో ఆవిష్కరణ డిఎస్పీ రవిబాబు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. కళ్యాణదుర్గం సీనియర్ డ్యాన్స్ మాస్టర్ సంజయ్ టీం ఆధ్వర్యంలో ఎస్ఆర్‌డి డాన్స్ స్టూడియో లోగోని సరికొత్తగా ప్రారంబించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవిబాబు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించి విద్యార్థిని విద్యార్థులతో క్రమశిక్షణతో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ డ్యాన్స్ మాస్టర్స్ సంజయ్, రవితేజ, దుర్గేష్, హుస్సేన్, తిప్పేస్వామి, గణేష్, రూహుల్ల పాల్గొన్నారు. పట్టణంలో మూడు ప్రాంతాలలో సరికొత్త బ్రాంచ్‌లు ప్రారంభించారన్నారు. మొదటి బ్రాంచ్ విద్యానగర్, రెండవ బ్రాంచ్ పార్వతినగర్, మూడవ బ్రాంచ్ సరోజ, కాంపౌండ్ వద్ద కార్యాలయాలు ఏర్పాటు చేసినట్లు దీనిని గమనించాలని ఎస్ఆర్‌డి తెలియజేశారు. లోగో ఆవిష్కరణ అనంతరం డిఎస్పీ రవిబాబును యాజమాన్యం దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన చందనమాల..




సన్మాన సభలో మాట్లాడుతున్న ప్రధాన్యాచార్యులు విజయలక్ష్మి.

**రాయదుర్గం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 2025 ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన కళాశాల విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ టి.విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా రాయదుర్గం నందు రాయదుర్గం రత్నాలు ఉన్నాయని, ఆరత్నాల్ని వెలిసి తీసి స్మరించుకోవడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. మంచి మార్కులు తెచ్చుకున్నావారిని పై చదువులకు కూడా ఈ విధంగానే చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత శిఖరానికి ఎదగాలని, మీ తల్లిదండ్రులకు, మీ గురువులకు మంచచి పేరు తీసుకొనిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు విద్యార్థులు మాట్లాడుతూ మేము ఇన్ని మార్కులు తీసుకురావడానికి కారణం గురువులు మరియు మా తల్లిదండ్రులని, ఇంకా ముఖ్యంగా కళాశాల ప్రధానచార్యుల సూచనలతో మేము అత్యధిక మార్కులు తెచ్చుకున్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కే.వీరేష్, ఎస్.ఆదిల్‌బాష, డి.శ్రీనివాసులు, కే.వెంకటేశులు, బి.గోవిందరెడ్డి, ఆక్కులరెడ్డి, బిజీ రూపవతి, జి.అరుణ, కే.నజీరహమ్మద్, యు.గంగాధర్, పి.చంద్రశేఖర్ ఆజాద్, ఏ.ఎర్రన్న, సి.భైయపరెడ్డి, కే.నరసింహులు, కే.ధనుంజయ, సి.నాగరాజ్, టిసి నరసింహులు, టి. సయ్యద్‌యూనస్, బి. వెంకటేష్‌నాయక్, ఎం.సునీత, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడేగోళం స్వచ్ఛ భారత్‌మిషన్ అమలను పరిశీలించిన అధికారులు.

**కణేకల్లు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



పరిశీలిస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ తనిఖీ చేస్తున్న దృశ్యం.

కణేకల్లు మండల పరిధిలోని ఉడేగోళం గ్రామం నందు స్వచ్ఛ భారత్ మిషన్ తనిఖీ చేసిన కార్యక్రమం అమలు నేషనల్ వాస్ ఎక్స్పెక్టెడ్ హిమాజ్ రాజ్ సొలంకి మంగళవారం ఉడేగోళం గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలోని మరుగు నీటి పారుదల వ్యవస్థ, సురక్షిత త్రాగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలల మూత్రశాలలు, ఇంకుడు గుంతలు, వ్యక్తి గత మరుడుదొడ్లు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం అమలు అవుతున్న విధానాన్ని అధికారులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు స్వచ్ఛభాతర్ మిషన్ జిల్లా ఐఇసి కోఆర్డినేటర్ సునీత, ఆర్డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసులు, ఏఈ శివ కృష్ణరెడ్డి, ఈఓఆర్‌డి చంద్ర మౌళి, గ్రామ సర్పంచ్ లావణ్య, తెదేపా నాయకులు మారుతిప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఇంజనీరింగ్ సహాయకులు అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



మొక్కులు తీర్చుకొంటున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

గత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు గెలుపొందాలని కోరుకుంటూ మండలంలోని ఎం.హనుమాపురం గ్రామంలో ఎంతో మహత్యం కలిగిన వన్నూరుస్వామి తాతకు అదే హనుమాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు మొక్కుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఎం.హనుమాపురం గ్రామంలో వన్నూరుస్వామి తాత ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో కోరిన కోరిక మేరకు మొక్కుతీర్చుకోవడంలో భాగంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ వన్నూరుస్వామి తాత ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం ఫలికారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపేరు మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మొక్కుబడిలో బాగంగా స్వామివారికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తరుపున చెక్కర తులాభారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు బరువుకు తగ్గ చెక్కరను స్వామి వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మెన్ హనుమంతరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామిరెడ్డి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం...

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



నిరసలు తెలియజేస్తున్న శ్రీరామిరెడ్డి కార్మికులు.

పట్టణంలోని శ్రీరామిరెడ్డి త్రాగునీటి పంప్‌హౌస్ వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్మికుల సమ్మె పదవరోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మంగళవారం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఆశించిన వారి ఆశలు నీరు గారాయ న్నారు. జిల్లాలో అనేక గ్రామాలకు త్రాగునీరు అందించుతున్న శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం మరోవైపు కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాలక్షేపం చేస్తూ కార్మికులను సమ్మెబాట పట్టేలా చేసిందన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్ 40నెలలు, కళ్యాణదుర్గం ప్రాంతంలో 30నెలల వరకు పిఎఫ్ బకాయిలు చెల్లించాల్సి ఉన్నా దీనిపై అధికార యంత్రాంగం ఏమాత్రం స్పందించకపోవడం వెనుక ఉన్న రహస్యం ఏమిటో ప్రజలకు చెప్పాలని, ఓ వైపు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు త్రాగడానికి నీరులేక ఇబ్బందులు పడుతున్నా మాకేం సంబంధంలేనట్లు అధికారులు ఉన్నారన్నారు. అధికారులు కాంట్రాక్టర్‌కు వత్తాసు ఫలుకుతూ ప్రజలను, కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికులకు అందాల్సిన వేతనాలు, పిఎఫ్ వెంటనే చెల్లించి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో కార్మికులకు పక్షాన సిపిఎం పార్టీ కూడా ఆందోళనలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. కార్మికుల సమ్మెకు ఎస్సీ,ఎస్టీ జేఏసి తాలుకా అధ్యక్షుడు చెలిమప్ప, మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, మండల అధ్యక్షుడు రంగనాథ్, శ్రీరామిరెడ్డి యూనియన్ నాయకులు వన్నూరుస్వామి, అల్లాబకాష్, గంగాధర, నరేష్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన పోరాళ్ళ ధనార్జున

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



కార్డులను పంపిణీ చేస్తున్న వార్డు ఇన్‌చార్జ్ పోరాళ్ళ ధనార్జున


పట్టణంలోని 28వ వార్డులో ఆ వార్డు ఇన్‌చార్జ్ పోరాళ్ల ధనార్జున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వార్డులోని పాలబావి, చెన్నవీరస్వామి దేవస్థానం, వడ్లకుంట తదితర ప్రాంతాల్లో పంపిణీ చేయడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాంప్లె రాజశేఖర్, ఎర్రిస్వామి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఫకీర్, జావిద్, బిఎల్ఏ పోరాళ్ల గోవర్ధన్, కెంచె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం.

### గోరంట్ల లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

### ఆయుష్ ఆయుర్వేద వైద్య అధికారిణి పి.సునీత

**గోరంట్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అలాగే వైద్యులు సూచించిన విధంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆయుర్వేద వైద్యాధికారిని పి.సునీత ఎం డి సూచించారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని మార్కెట్ వీధి టీచర్ సువర్ణ రేఖ, మరియు అంగన్వాడీ సెంటర్ 7 టీచర్ బిట్ర.ప్రమీల, కాంపౌండర్ విజయలక్ష్మీల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ్‌పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు శిశువులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం తోపాటు ఆరోగ్య జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,పౌష్టికాహారంతోపాటు ఆవుపాలు ఆవునెయ్యి తీసుకోవడం వల్ల శిశువులలో మేధాశక్తి పెరుగుతుందన్నారు, ఎండు ద్రాక్షతోపాటు ఖర్జూరాలు ఆకుకూరలు పండ్లు సెనగలు అలసందలు పెసలు లాంటివితింటే రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. వేసవికాలంలో నీటిని కాచి చల్లార్చి తీసుకోవాలని మజ్జిగ చెరుకు రసం లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు,అదేవిధంగా గోరంట్ల పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల ఆయుష్ ఆరోగ్య మందిర్ ను సంప్రదించి వైద్య సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు. ఈకార్యక్రమంలో ఆశవర్కర్‌శివమ్మ,అంగన్వాడీ సహాయకురాలు పి.రామక్క, తాజూన్నితోపాటుగర్భిణిలు,బాలింతలు, శిశువులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ఎం.మహిమాన్విత్

**చిలమత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



అవార్డును చూపుతున్న విద్యార్థి ఎం.మహిమాన్విత్

చిలమత్తూరు మండల కేంద్రంలోని ప్రముఖ శ్రీసాయియేసు ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 2వ తరగతి చదువుతున్న ఎం.మహిమాన్విత్ ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోల్లో ఎక్కువ మంది వ్యక్తుల్లో (1046) ఒక గంటలో పియానో వాయిద్యం వాయించిన వీడియోలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకున్నాడు. ఈ మేరకు శ్రీసాయియేసు ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎల్.భాస్కర్, అధ్యక్షురాలు ఎల్.రాధ, తండ్రి ఎం.ముత్యాలప్ప (ప్రభుత్వఉపాధ్యాయుడు, టేకులోడు), తల్లి ఎం.మెర్సీ రాణి, ఉపాధ్యాయుల బృందం ఆనందం వ్యక్తం చేశారు.

## మా భూమికి రహదారి చూపండి

**లేపాక్షి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



కాలువను ఆక్రమించుకున్న దృశ్యం

మండలంలోని కంచిసముద్రం పొలం గ్రామ సర్వే నెంబర్ 194-2 సర్వేనెంబర్‌లోని భూములకు రహదారి చూపించాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలువ ద్వారా తమ భూమికి వెళుతుండే వారమని అయితే ఆ కాలువ బయన్నపల్లికి చెందిన ఓ రైతు ఆక్రమించుకొని తమ పొలంలో కలుపుకోవడంతో తమ భూమికి వెళ్లే రహదారిని మా భూమిలోకి వెళ్లే రహదారి పూర్తిగా మూసుకుపోయిందని రైతు రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్కెచ్ మేరకు తనకు రహదారి చూపించాలని సంబంధిత అధికారులను పలుమార్లు అడిగినా భూమికి రహదారి లేదని చెప్పినట్టు రైతు పేర్కొన్నారు. మా తాత, ముత్తాతల నుండి మా భూమికి వున్న రహదారి చూపించాల్సిన బాధ్యత మండల రెవిన్యూ అధికారులపై వుందని రైతు పేర్కొన్నారు. అదేవిధంగా కొండ నుండి చెరువుకు నీరు వచ్చే కాలువను రైతు ఆక్రమించుకోవడంతో పూర్తిగా మూసుకుపోయిందని ఇరిగేషన్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమకు రహదారి చూపించాలని ఆయన కోరారు.

## ఆ 170 కుటుంబాలకు నీళ్లు, కరెంట్ ఇవ్వండి

-ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్ యార్డ్ తొలగించండి

-మండల వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు న్యాయం చేయండి

-మండలమీట్‌లో వినతిపత్రం అందచేసిన వ్యవసాయ, భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు

**గోరంట్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**




ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద పేదలు నివాసం వుండే సిపిఎం కాలనీలో నీళ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలి, ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్ యార్డు తొలగించాలి, గోరంట్ల మండల కేంద్రములో ప్రభుత్వ రేషన్ కార్డుదారులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ, కెవిపిఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఒ నరేంద్రకుమార్‌కు వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలసముద్రం క్రాస్‌లోని సిపిఎం కాలనీలో దాదాపు 170 కుటుంబాలు నివాసం వున్నాయని, వీరందరూ రోజు వారి రెక్కల కష్టం మీద ఆధారపడి కూలి పనులు చేసుకొని జీవనం చేస్తున్న దళిత, బిసిలు అన్నారు. గత 2 సంవత్సరాల నుండి కరెంట్, నీళ్ల సౌకర్యం లేకుండా అసౌకర్యాల మధ్య జీవిస్తున్నారని, నిత్యం పాములు, తేళ్లతో భయం భయంగా బతకాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. తక్షణం కాలనీ వాసులకు నీళ్లు, కరెంటు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎముకులగుట్టపల్లి వద్ద జగనన్న లేఅవుట్‌లో దాదాపు 75 మంది గృహాలు నిర్మించుకున్నప్పటికి నివాసం వుండలేక ఇళ్లు ఖాళీగా వున్నాయన్నారు. కారణం కాలనీ దగ్గర గ్రామ పంచాయతీ వారు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో చెత్తా చెదారం చికెన్ వ్యర్థ పదార్థాలు వల్ల దుర్వాసనతో లబ్ధిదారులు నివాసం వుండే పరిస్థితి లేదన్నారు. వీటిని తొలగించాలని ఇప్పటికే అనేకమార్లు వినతిపత్రాలను అందచేశామని గుర్తు చేశారు. ఇంకా మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక దుకాణదారులు రెండు, మూడు రోజులు మాత్రమే బియ్యం సరఫరా చేసి చేతులెత్తేస్తున్నారని, దీవంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తూకాల్లో కూడా భారీగా వ్యత్యాసాలు వుంటున్నాయన్నారు. బియ్యం పంపిణీలో వలస కార్డుదారుల పట్ల డీలర్లు వివక్ష చూపిస్తున్నారన్నారు. రేషన్ కార్డుదారులకు న్యాయం చేయాలని కోరారు. తక్షణం పేదలకు నీటి సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేయాలని వారు వ్రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ రెండు రోజుల్లో కాలనీలో వున్న వాటర్ ట్యాంకులతో నీటిని సరఫరా చేసి కొళాయిలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్ యార్డ్ కూడా తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ, ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు ఆంజనేయులు, శోభ, గంగమ్మ, రత్నమ్మ, హబీబ్, బాబా, నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 22వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ఈ నెల 22వ తేదీన మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దాస్‌నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 22వ తేదీ మంగళవారం ఉదయం 11గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## ఈ నెల 19వ తేదీన బహిరంగ వేలం

**రాయదుర్గం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

పట్టణంలో ఉన్న రాణిసత్రంకు చెందిన ఖాళీస్థలములో నిలుపుకొను ప్రైవేటు వాహనాలు మరియు తోపుడు బండ్లపై దినసరి వ్యాపారమును చేసుకొను తాత్కాలిక వ్యాపారుల నుండి 2025 మే 17వ తేదీ నుండి 2026 మే 16వ తేదీ వరకు గేటు రుసుమును వసూలు చేసుకొన్న హక్కును విక్రయించుటకు ఈ నెల 19వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బహిరంగ వేలమును పట్టణంలోని ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానం ఆవరణంలో 19వ తేదీ ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గతవారు ఈ వేలము నందు రూ.లక్ష డిపాజిట్టు చెల్లించి వేలము పాటలో పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

03ATP15_03ATP15.qxd 15-04-2025 PM 11:15 Page 1



## మైనార్టీల పక్షపాతి వైసీపీ - మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పిటిషన్ వేసి వైసీపీ ముస్లింల పక్షపాతి అని మరోమారు చాటుకుందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్ పేర్కొన్నారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్ ఆధ్వర్యంలో మైనార్టీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేయించి మైనార్టీల హక్కులను కాపాడేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందని అందులో భాగంగానే వక్ఫ్ సవరణ చట్టం-2025ను సవాల్ చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింద న్నారు. వక్ఫ్ సవరణ చట్టం-2025లో ఉన్న అంశాలు పూరిగా అసంబద్ధంగా, ఒక మతం పట్ల వివక్ష చూపడంతో పాటు, న్యాయ పరమైన సూత్రాలకు విరుద్ధం గా,రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. అంతేకాకుండా కొత్త చట్టంలో "వక్ఫ్ నిర్వచనాన్ని మార్చడం. కొన్ని శతాబ్దాలుగా అనేక మసీదులు, ముస్లిం స్మశాన వాటికలు, దర్గాలు, ముస్లిం మత ప్రదేశా లన్నీ కూడా ఎలాంటి డీడ్స్ లేకపోయినా, వక్ఫ్ బోర్డుల పరిధిలో కొనసాగుతూ, వక్ఫ్ ఆస్తులుగా కొనసాగుతున్నాయని,వక్ఫ్ సవరణ చట్టం వల్ల వాటన్నింటిపై బోర్డుకు ఇప్పటి వరకు ఉన్న హక్కును తొలగిస్తే ఆయా ఆస్తుల స్వాధీనం లేదా పున:వర్గీకరణకు అవకాశం ఏర్పడుతుం దన్నారు.దీని వల్ల చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిల్చే ప్రదేశాలను కోల్పోవాల్సి రావడమే కాకుండా వాటి అస్తిత్వం లేని దుస్థితికి దారి తీసే వీలుందని పేర్కొన్నారు.అదే విధంగా వక్ఫ్ సవరణ చట్టంలో, వక్ఫ్ బోర్డు సీఈవోగా ముస్లిం వ్యక్తి ఉండాలన్న నిబంధనను తొలగించడంతో పాటు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ము స్లిమేతరులకు అవ కాశం కల్పి స్తారన్నారు. ఇది తమ హక్కు లకు భంగం కలిగించడమేనని, మతాల మధ్య ఉన్న సామర స్యాన్ని దెబ్బతీ యడమే అవు తుందన్నారు.అనేక లోపా లు అనుమానాలు,హక్కులు కోల్పో వడం వంటి ముస్లింలలో అ భద్రతా భావాన్ని కలిగిస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లింల పక్షపాతి అని మరోమారు చాటుకు ఒదన్నారు సమావేశంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్,రాష్ట్ర కార్యదర్శి వేముల నదీం , నగర అధ్యక్షులు మన్సూర్, జిల్లా కార్యదర్శి ఖాజా, కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్ ,కో అప్షన్ సభ్యులు శంషుద్దిన్,నాయకులు కొర్రపాడు హుస్సేన్ పీరా,జా విద్ ,దాదు, బాషా , హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్.

## మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిఈఓ కార్యాలయం ముట్టడి - డివైఎఫ్ఐ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి డిఇఓ కార్యాలయం వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఇఓ కార్యాలయ ముందు ధర్నా నిర్వహించి డీఈఓకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కసాపురం రమేష్, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి హోదాలో మొదటి సంతకం పెట్టి మొదటికే డీఎస్సీ అభ్యర్థులని మోసం చేశారని ఆరోపించారు. 10 నెలలు గడిచినా మొదటి సంతకాన్ని అమలు చేసే పరిస్థితి లేనప్పుడు వారంలోనే మెగా డీఎస్సీని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికి అనేక ప్రకటనలు చేసి నిరు ద్యోగులను తీవ్రంగా మో సం చేశారని తెలిపారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నూరుల్లా, సురేంద్రబాబు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దు, పరమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, భీమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.


డిఇఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## డీఎస్సీ 2008 హామీ పత్ర ఉపాధ్యాయులకు కామన్ సీనియారిటీ వర్తింపజేయాలి - ఏపీటీఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డీఎస్సీ 2008 హామీ పత్ర ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్‌కు సమర్పించిన అభ్యర్థన పత్రం మేరకు బాధిత ఉపాధ్యాయులతో కలిసి ఏపీటీఎఫ్(1938) జిల్లా శాఖ అనంతపురం జిల్లా డీఈఓ ప్రసాద్ బాబుకి డీఎస్సీ 2008 హామీ పత్ర ఉపాధ్యాయులకు కామన్ సీనియారిటీ అమలుచేసి త్వరితగతిన ఉత్తర్వులు విడుదల చేయవలెనని, టిస్‌లో బాధిత ఉపాధ్యాయులకు ఎడిట్ ఆప్షన్ కల్పించవలెనని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2023 వేసవి సెలవుల్లో ఇండక్షన్ ట్రైనింగ్‌లో మొదటి మూడు విడతలకు హాజరైన డీఎస్సీ 1998, డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు మాత్రమే ఐదు రోజుల వేతనం చేయుటకు ఉత్తర్వులు ఇచ్చారని 4వ విడత, 5వ విడత హాజరైన డీఎస్సీ 1998, డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు కూడా ఐదు రోజుల వేతనం చే యు విధంగా సవరణలతో కూడిన ఉత్తర్వులు ఇవ్వవలెనని ఏపీటీ ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ వినతి పత్రం సమర్పించారు. డీఈఓ స్పందిస్తూ త్వరతగతిన ఉత్త ర్వులు విడుదల చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీనివాసనాయక్, డీఎస్సీ 2008 హామీ పత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు


డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## శ్రీ శ్రీ అక్కమ్మ దేవతల పరుష సందర్బంగా క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రికెట్‌పోటీలను ప్రారంభిస్తున్న సిఐ రాజు


క్రీడాకారులతో సిఐ తదితరులు

కూడేరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కరుట్లపల్లి గ్రామంలో మే ఐదవ తేదీన జరిగే శ్రీ శ్రీ అక్కమ్మ దేవతల పరుష సందర్భంగా పయ్యావుల బ్రదర్స్ ఆశీర్వాదంతో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను కూడేరు సీఐ రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి సరదాగా ఆయన క్రికెట్ ఆడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజ మని, ఓడిన గెలిచిన క్రీడాకారులు క్రీడా స్పూర్తిని కొనసాగించాలని సిఐ తెలి పారు. అక్కమ్మ దేవతల పరుష సందర్భంగా క్రీడలు నిర్వహించటం అభిన ందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు బోయపాటి శ్రీనివాసులు, సోమర వెంకటప్ప, రాళ్లపల్లి లక్ష్మినా రాయణ, గ్రామ నాయకులు నెత్తుటిపులి నాగరాజు, పూజారి అంజి, పూజారి హరి, తలుపూరు నాగ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ పడితే అక్కడ వెంచర్లు ఎటువంటి అధికారైన తోక ముడవాల్సిందే?

గార్లదిన్నె ఏప్రిల్ 15ప్రభాత వార్త: ఇన్నాళ్లు పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు పల్లె ప్రాంతాలకు వేగంగా విస్తరిస్తోంది. ప్రధానంగా మండల కేంద్రాల చుట్టూ ఖాళీ జాగా కనిపిస్తే చాలు రియల్టర్లు అక్కడ వాలి పోయి ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటు పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.. వ్యవసాయ భూములుగా చూపుతూనే ప్లాట్ల అమ్మకాలు..మండలంలోని వివిధ గ్రామాల కు విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ దందా...యల్పి నెంబర్లు 2219, 2220, 2221,2222,2223లలో మార్తాడులోని జిల్లాపరిషత్ హైస్కూల్, పంచా యతీ కార్యాలయం చుట్టు ప్రక్కల సమీపంలో గార్లదిన్నె నుండి కూడేరుకు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే ఇష్టారాజ్యాంగ అక్రమ లేఔట్ వెలిసిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు..తమ అక్రమదందాకు ప్రభుత్వ నిబంధనలు అడ్డురాకూడదనే ఉద్దేశంతో ప్లాట్లను గంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పించుకుంటున్నారు. అసలు నిబంధనల ప్రకారం అనుమతి పొందిన లేఅవుట్‌తో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అడ్డగోలుగా ప్లాట్లను అమ్ముకుంటున్నారు.

## ఒన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో సురక్ష వెహికల్ ద్వారా నేరాలపై అవగాహన

అనంతపురం కలెక్టరేట్,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త
జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు సిఐ రాజేంద్ర నాథ్‌యాదవ్, ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నేరాల పై అవగాహ న కార్యక్రమం నిర్వహి ంచారు. ప్రజలు నేరాల బారిన పడకుండా అవగాహన చేయడానికి "సురక్ష" పేరున ఎల్ఈడి డిస్‌ప్లే బొలేరో వాహనాన్ని జిల్లాలో తిప్పుతున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఒన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలు, జన సమూహ కూడళ్లలో ఈ వాహనాన్ని వుంచి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూపిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ. హెల్మెట్, సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు, గంజాయి, మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించారు.


. నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## నేడు మండల సర్వసభ్య సమావేశం

యల్లనూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

అనంతపురం వైద్యం ఏప్రిల్ 15 ప్రభాతవార్త
తపోవనంలోని చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో బాలవిహార్ సమ్మర్ క్యాంపును ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు చిన్మయ మిషన్ నిర్వాహకులు ఆత్మ విధానంద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు లో చిన్నారులకు యోగ మెడిటేషన్ భగవద్గీత ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ స్టోరీస్ గేమ్స్ పర్సనల్ డెవలప్మెంట్ లాంటి అంశాలలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు సమ్మర్ క్యాంపు ప్రవేశ రుసుముగా రూ 500 నిర్వహించామని ఆసక్తి ఉన్న వారు 9440442466,9985552292 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## డాక్టరేట్ పొందిన విహెచ్పిఎస్ నాయకునికి వైసీపీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కూడేరు,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త
ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయం నందు తమిళనాడు ఆసియన్ ఇంటర్నే షనల్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నకు ఎంపీపీ నారాయణ రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీటీసీ తోపుదుర్తి రామాంజనేయులు ఎస్టీ సెల్ కన్వీనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుడైన పెద్దన్న సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం ఎన్నో పోరాటాలు చేస్తూ కష్టపడినందుకు ఫలితమే డాక్టరేట్ అని ఇంకా అతను ఎన్నో అవార్డులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.


పెద్దన్నను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

## 'మున్సిపల్' కమిషనర్లు బదిలీ

అనంతపురం ఏప్రిల్15 ప్రభాతవార్త
జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం జిఓ జారీ చేసింది. అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డిప్యూటి కమిషనర్ వెంకటేశ్వర్లును హిందూపురం అసిస్టెంట్ కమిషనర్‌గా రాజమండ్రి అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ అండ్ కమిషనర్‌గా పనిచేస్తున్న డాక్టర్ డి.పావనిని అనంతపురం డిప్యూటి కమిషనర్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా అనంతపురం రెవెన్యూ అధికారిగా వుంటూ పెనుకొండ నగర పంచాయితీ కమిషనర్(ఎఫ్ఏసి)గా బదిలీపై పనిచేస్తున్న సతీష్‌కుమార్‌ను శాశ్వత కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

తాడిపత్రిటౌన్,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త
అగ్ని ప్రమాదాలపై ఫైర్ ఆఫీసర్ మోహన్‌బాబు ఆధ్వర్యం లో పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం పట్టణంలోని అశోక్‌పిల్లర్ సర్కిల్, ఆర్టీసి బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్ సిబ్బంది నీటిని పైకి చిమ్ముతూ చేసిన మాక్‌డ్రిల్ అందరిని అబ్బురపరిచింది. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మోహన్‌బాబు మాట్లాడుగూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సభవిస్తే వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

### - అధికారులను సూచించిన మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త
తాడిపత్రి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం తాడిపత్రి మున్సిపల్ కార్యాలయాన్ని జె.సి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో కలియ తిరుగుతూ అధికారుల పని తీరుపై ఆరా తీశారు.


కార్యాలయానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

### - భక్తాదుల రద్దీతో కిటకిటలాడిన రామాలయం

పామిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
పెన్నానది పరివాహక ప్రాంతంలోని రామాలయంలో మంగళవారం రాత్రి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వందలాది భక్తాదుల మధ్య కన్నుల పండువగా సాగింది. శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని ప్రతిఏటా చైత్రమాసం నవమి తరువాత 9 రోజులకు ఇక్కడ శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని అర్చకులు గొల్ల పల్లి మహదేవయ్య తెలిపారు. మోటార్ బాలన్న వంశస్థులు భకాదుల మధ్య అరిగేల శ్రీనివా సులు ఆధ్వర్యంలో ధనుంజయ వెంకటేశ్వర్లు దంప తులు కళ్యాణ కర్తలుగా వ్యవహరించగా శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్స వాన్ని చేపట్టారు. కళ్యాణోత్సవానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తాదులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థప్రసాదా లను స్వీకరించారు. అనంతరం శ్రీ సీతారాములు లక్ష్మణల వారి ఉత్సవ విగ్రహాలతో ప్రాకారోత్సవం జరిపారు. శ్రీ సీతారాములు లక్ష్మణలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తాదుల రద్దీతో దేవాలయ ప్రాంతం కిటకిటలా డింది. ఈకార్యక్రమంలో దేవాలయాల సేవకుడు కే.నారాయణ మూర్తి, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలు.


శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం.

## ఘనంగా పవన్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
ఏపిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవాధ్య క్షులు వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి డాక్టర్ పాలవల పవన్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడు కలను మంగళ వారం ఆయన నివాసంలో విశ్రాం త ఉద్యోగుల సంఘం ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. విశ్రాం త ఉద్యోగ సంఘం నాయకులు మోకా హరిమోహన్, గోపాలకృష్ణ, సురేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పాలవల పవన్‌కుమార్‌రెడ్డికి పూల బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వయస్సులో చిన్నవాడైన గొప్ప మనస్సుతో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగులకు పవన్‌కుమార్‌రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలు వెల కట్టలేనివన్నారు. కార్యక్రమంలో బాషా, నరసింగరావు, ఆంజినేయులు, శ్రీరాములు, వెంకటరమణారెడ్డి, బాషా, సోమిరెడ్డి, సుబ్బరాయుడులు పాల్గొన్నారు.


: కేక్ కట్ చేస్తున్న పవన్‌కుమార్‌రెడ్డి

## దళిత గిరిజన ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా కొర్రపాడు నాగేంద్ర

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
దళిత గిరిజన ప్రజా సంఘం ప్రధాన కార్యాలయంలో మంగళవారం సింగనమల నియోజకవర్గం అధ్యక్షులుగా కొర్రపాడు నాగేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాకేట్ల చందునాయక్ మాట్లాడుతూ.. గతంలో బుక్కరాయ సముద్రం మండల అధ్యక్షులుగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు చేసిన కొర్రపా డు నాగేంద్రను దళిత గిరిజన ప్రజా సంఘం శింగన మల నియోజకవర్గ అధ్యక్షులుగాఎన్నుకుంటూ దళిత గిరిజన ప్రజాసంఘం నిర్మాణం చేస్తూ సమాజంలో జరుగుతున్న అసమాన తలను రూపు మాపే విధంగా పోరాడాలని పేర్కొన్నారు. మహానీయులు సూచించిన మార్గంలోనే నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ నిజాం, గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపకులు కేశవనాయక్ తదితరులు పాల్గొన్నారు.


కొర్రపాడు నాగేంద్రకు కండువా కప్పుతున్న దృశ్యం

## అఖిల భారత కిసాన్ సభలో పాల్గొన్న రైతు సంఘం అధ్యక్షులు

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
తమిళనాడులోని నాగపట్నంలో జరుగుతున్న అఖిల భారత 30వ కిసాన్ సభ వేడుకల్లో భారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ వెంకయ్య అఖిల భారత రైతు ఉద్యమ రథసారధి రాకేష్ సికాయత్, ఏపి రైతు సంఘం అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య, రాష్ట్ర రైతు సంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ కాటమయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు, ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, సత్యసాయి జిల్లా మహాదేవ, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, సూర్యనారాయణరెడ్డి, వెంకటరాముడు, నరసింహులు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.


అఖిలభారత కిసాన్ సభలో చెన్నప్ప యాదవ్

## ఆటో బోల్తా పడి ఒకరు మృతి. పలువురికి గాయాలు.


మృతి చెందిన వెంకటరాముడు.


ప్రమాదానికి గురైన ఆటో.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :
అనంతపురం రూరల్ కందుకూరు గ్రామం సమీపంలో అదే గ్రామానికి చెందిన ఆటో బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న కందుకూరు గ్రామానికి చెందిన యర్రముద్దయ్య గారి వెంకటరాముడు అక్కడికి అక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్ బక్తర్ కు తీవ్ర గాయాలు కావడం తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న కందుకూరు గ్రామానికి చెందిన ప్రయాణికులు రమాదేవి, రామకృష్ణ, మనోహరమ్మ లు గాయపడటంతో స్థానికులు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన విషయాన్ని పోలీసులు తెలుసుకుని అక్కడికి చేరు కుని సంఘ టన స్థలాన్ని పరిశీలించారు. కందుకూరు నుండి అనంతపురం కి వెళ్తున్నారు

## జె ఎన్ టి యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్:సుదర్శన్ రావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

### టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

అనంతపురం రూరల్,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త :
జేఎన్ టి యు వైస్ ఛాన్సర్, ప్రొఫెసర్ సుదర్శన్ రావు దంపతుల పెళ్లిరోజు ఈ సందర్భంగా ప్రొఫెసర్:సుదర్శన్ రావు ని మంగళవారం అయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిసాకేవీరాంజనేయులు.


సుదర్శన్ రావు కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

## చదువుల రారాణి మెహక్‌సుల్తాన

### - ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి ర్యాంక్
### - ఆనందంలో మునిగి తేలుతున్న తల్లిదండ్రులు
### - హర్షం వ్యక్తం చేసిన సాయిసిద్ధార్థ కళాశాల యాజమాన్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
ఇటీవల వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించిన మెహక్‌సుల్తాన చదువుల రారాణిగా అందరి మన్ననలు అందుకుంటోంది. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి పట్టణం లోని సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థిని ఏ.మెహక్‌సుల్తాన ఎంపిసి గ్రూపులో 992/1000 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. కాగా ఆమె స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు కళాశాల యాజమాన్యం గర్వంగా ప్రకటిం చుకుంది. చదువుల ఆణిముత్యం సుల్తానా తండ్రి షామీర్‌బాష చాలవేముల ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి కలిమున్నీసా కూడా తాడిపత్రి పట్టణంలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు కూడా ఉపాధ్యాయ వృత్తిలో వుండడంతో సుల్తానా చదువు పట్ల బాగా ఆసక్తిని పెంచుకుంది. ఈ సందర్భంగా భవిష్యత్ ప్రణాళిక పట్ల సుల్తానాను పలుకరి ంచగా ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ చదువుతానని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తనకు చిన్నతనం నుండి సైన్స్, గణితం పట్ల ఆసక్తి ఎక్కువని ఉన్నత విద్యవరకు ఇందుకు అనుబంధమైన కోర్సులను ఎంచుకుని ముందుకు పోతున్నానన్నారు. ప్రస్తుతం సాధించిన మార్కుల స్పూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాననే ధీమాను సుల్తానా వ్యక్తం చేశారు. ఈ విజయంలో తల్లిదండ్రులు, తమ కళాశాల లెక్చరర్ల ప్రోత్సాహం ఎంతో వుందని వారికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానన్నారు. కాగా తాడిపత్రి చరిత్రలో ఇంత పెద్దఎత్తున ప్రతిభ చూపిన తమ విద్యార్థి సుల్తానా తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డిలు పుష్పగుచ్చం అందచేసి విద్యార్థిని ప్రశంసించారు. మెహక్ సుల్తాన భవిష్యత్‌లో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు.


మెహక్‌సుల్తానకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

## 15 మందికి సివై టిబి చర్మ పరీక్షలు

పుట్లూరు,
ఏప్రిల్ 15 ప్రభాతవార్త
పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో సివై టిబి చర్మ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీవాణి మాట్లాడుతూ ఈ పరీక్ష టిబి వ్యాధి సోకిన రోగితో పాటు నివసించే కుటుంబ సభ్యులందరికీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి నుండి టిబి వ్యాధి సోకిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులకు ఈ చర్మ పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దాదాపు 15 మందికి ల్యాబ్ టెక్నీషి యన్ మహబూబ్‌బాష సిఐ టిబి చర్మ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సునీల్, నాగరాజు, కిరణ్‌కుమార్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.


చర్మ పరీక్ష చేస్తున్న దృశ్యం

## మాజీ సైనిక అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో మాజీ సైనిక అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళ వారం ఎంపిక చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షునిగా పెద్దయ్య, ఉపాధ్య క్షు నిగా పీరయ్య, ట్రెజరర్‌గా రఘునాథ్‌రెడ్డి, సెక్రటరీలుగా రంగారెడ్డి, శ్రీధర్‌బా బు, ముఖ్య సలహాదారులుగా కాళిదాసరాజు, మనోహర్‌రెడ్డి.. ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా రామకృష్ణారెడ్డి, నారాయణ, వివి రెడ్డి, తదితరు లను ఎన్నుకోవ డం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాజీ సైనికులు, వితంతు మహిళల అవసరాల నిమిత్తం సేవచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.


నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

## అనారోగ్యంతో పంతులు చెరువు వీఆర్ఏ పకీరప్ప మృతి.

నల్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాత వార్త. మండల పరిధిలోని పంతచెరు గ్రామపంచాయతీలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న పకీరప్ప 75. కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధప డుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ రవి కుమార్ సిబ్బంది తోటి మృతుడు స్వగ్రామం పంతుల చెరువు కు అక్కడికి చేరుకొని. మృతుడు పకీరప్ప కు పూలమాలవేసి నివాళులర్పించి. ఆ కుటుంబాన్ని పరామర్శించి. అనంతరం ప్రభుత్వం తరపున పకీరప్ప అంత్యక్రియలకు 25 , వేల రూపాయలు అందజేశారు. నివాళులు అర్పించిన వారు డి ఎల్ పి ఓ అంజినప్ప. ఆర్ ఐ లక్ష్మీదేవి, విఆర్ఓ సుశీల, నీలకంఠ రెడ్డి.. ఆర్ డబ్ల్యు ఎస్ జయమ్మ,. సర్వేర్ హరీష్. గ్రామ సర్పంచ్ భర్త రమణారెడరెడ్డి, ఆర్ భయ్యా రెడ్డి, తాసిల్దార్ సిబ్బంది రవి. పతి. తదితరులు పాల్గొన్నారు.


మృతుడు వీఆర్ఏ పకీరప్పకు నివాళులర్పిస్తున్న తహసిల్దార్ సిబ్బంది..

## విందుకు హాజరైన రమేష్‌రెడ్డి

పెద్దవడుగూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
మండలంలోని మల్లేపల్లి, చింతలచెరువు గ్రామాల్లో మంగళవారం జరిగిన విందులో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈ విందులో ఆయనతో పాటు వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, అమర్నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విందులో పాల్గొన్న రమేష్‌రెడ్డి, తదితరులు

# తిరుమలలో భక్తులకందుతున్న సౌకర్యాలు అమోఘం

**- గతం కంటే ఇప్పుడు అన్నీ బాగున్నాయని భక్తులు చెబుతున్నారు - తిరుమల శ్రీవారి దర్శనం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత - కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి స్వామి వారి దర్శనం - వెంగమాంబ నిత్యాన్నదాన సత్రంలో భోజనం చేసిన ఎమ్మెల్యే సునీత**

అనంతపురం, ఏ ప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో

తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకందుతున్న సౌకర్యాలు చాలా బాగున్నాయని.. ఈ విషయాన్ని భక్తులే స్వయంగా చెబుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం ఆమె కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. ఆలయంలో స్వామి వారి దర్శనం తర్వాత అక్కడ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆమె భక్తులను పలుకరించి.. అక్కడ సౌకర్యా లను అడిగి తెలుసుకున్నారు. అలాగే లడ్డూ నాణ్యతను గురించి కూడా ఆరా తీశారు. చాలా మంది భక్తులు గతం కంటే సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని.. దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. అనంతరం ఆమె వెంగమాంబ నిత్యాన్నదాన సత్రానికి వెళ్లారు. అక్కడ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత అన్నదాన సత్రంలో వంటశాలను పరిశీలించారు. అక్కడ పని చేసే సిబ్బందితో మాట్లాడి పలు అంశాల గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీటీడీ నూతన పాలకమండలి వచ్చిన తర్వాత భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు మెరుగు పరిచారన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.



స్వామిదర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

# రెచ్చగొట్టే వీడియోలు పోస్ట్ చేస్తే కఠిన చర్యలు : డి.ఎస్.పి

హిందూపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే శాంతి భద్రతలకు విఘాతం కలిగించడంతో పాటు మతాలు, వర్గాల మధ్య గొడవలు సృష్టించాలని చూస్తే ఎవరిని ఉపేక్షించమని, రౌడీ షీటర్లను రౌడీషీటర్ల లాగే చూస్తామని హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో డిఎస్పి గారు సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, ఆంజనేయులు, జనార్ధన్ లతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. 08.04.2025వ తేది మధ్యాహ్నం 12.30 గంటల సమయములో హిందూపురం టౌన్ ముద్దిరెడ్డిపల్లి నివాసి అయిన గోరవ మోహన్ తన స్వగ్రామము అయిన చెన్నేకొత్తపల్లి మండలం, న్యామద్దల గ్రామము నందు మద్యం మత్తులో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన మోహన్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి తన మొబైల్ ఫోన్ నందు రికార్డు చేసి వాట్సాప్ లలో పోస్ట్ చేశాడు. సదరు వీడియో 11.04.2025వ తేది రోజు నుంచి వైరల్ కావడం జరిగింది. ఈ విషయంలో పోలీసులు 1204 2025 న ఇతనిపై పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. 11.04.2025 గోరవ మోహన్ చేసినటి వంటి అనుచిత వ్యాఖల వీడియో వైరల్ అనంతరం, సదరు గోరవ మోహన్ ను చంపాలనే ఉద్దేశ్యముతో 11.04.2025వ తేది రాత్రి సుమారు 10.00 గంటల సమయములో అతను హిందూపురం టౌన్ బాలాజీ సర్కిల్ నందు ఉన్న హిడెన్ హాట్స్ రెస్టారెంట్ లో ఉన్నది తెలుసుకొని సురేష్ ఇంకో నలుగురితో కలిసి బీర్ బాటిల్ తో విచాక్షనరహితంగా దాడి చేసి తలకు తీవ్ర రక్త గాయం కలగజేసినారు. దీనిని వీడియో చేసి సోషల్ మీడియా నందు వైరల్ చేసుకొన్నారు. తరువాత అదే రోజు అనగా 12.04.2025వ తేది మధ్యాహ్నం 01.30 గంటలకు గోరవ మోహన్ పిర్యాదు మేరకు హిందూ పురం 1వ పట్టణ పొలిసు స్టేషన్ నందు కేసును నమోదు చేసి అదే రోజు రాత్రి సురేష్, శివకృష్ణలను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడమైనది. అదే రోజు సాయంత్రం బోయ లోకేష్, నవీన్ కుమార్ మరి కొంత మంది చేతిలో ఐరన్ రాడ్డుతో గోరవ మోహన్ బావమరిది ఇంట్లోకి అక్రమ ప్రవేశం చేసి, గోరవ మోహన్ కనిపిస్తే చంపేస్తాము అని బెదిరించడం జరిగినది. దీనిని కూడా విడియో చేసి సోషల్ మీడియా నందు వైరల్ చేసుకొన్నారు. 14.04.2025 లోకేష్, నవీన్ కుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనది. ఈ కేసులో ప్రధాన ముద్దయుగా ఉన్న లోకేష్ వాల్మీకి పై హిం దూపురం టూ టౌన్ పొలిసు స్టేషన్ నందు రౌడీ షీట్ కల దు. అలాగే అతని పై హిం దూపురం 1 వ పట్టణ పొలి సు స్టేషన్ నందు 04 క్రిమినల్ కేసులు కలవు. అలాగే హిం దూపురం 2వ పట్టణ పొలిసు స్టేషన్ అతని పై ఒక క్రిమినల్ కేసు కలదు. మొత్తంగా 6 కేసుల్ ఉన్నాయి. ఈ విధంగా చట్టాన్ని చేతిలోకి తీసుకొని నేరం చేస్తూ, స్వయంగా వారి చేస్తున్న నేరాన్ని విడియోలు తీయించుకుంటూ సోషల్ మీడియా ద్వార వారి నేరాన్ని వైరల్ చేయడం వలన నేర ప్రవృత్తి నేరస్తులకు పెరుగుతూ ఉంది. దీని వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతునారు. లా అండ్ ఆర్డర్ మీద నమ్మకం తగ్గే అవకాశం ఉన్నది. ఈ చర్యలను ఎట్టి పరిస్థితిలోను హిందూపురంలో ఎవరిని ఉపేక్షించేది లేదు. నేరము చేయమని రెచ్చగొట్టేవారిని కూడా వదిలేది లేదు. వ్యక్తిగత దూషణ కూడా సహించేది లేదు కావున ప్రెస్, మీడియా సోదరులు, రాజకీయ నాయకులూ, ప్రజలు అందరు నేరస్తుల పై కఠిన చర్యలు తీసుకొనుటకు పోలీసులకు సహకరి ంచవలెను అని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న డిఎస్పి మహేష్

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ మీటింగ్‌ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్‌మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు, ఆయాలు, ఎన్ఆర్ఈజిఎస్ కార్మికుల్లో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు.

2025-26లో జిల్లాలో మొత్తం 35,286 మందికి సాక్షరత తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణ ంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చోట్ల మహి ళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో వుందని, వారు సం తకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈ నెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరా స్యులను గుర్తించాల్సి వుం దని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాల న్నారు. మే 5వ తేదీ నుండి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు 200 గం టల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందిం చబ డిందని, అంగన్ వాడి కేం ద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్య త కేంద్రాల కోసం వినియోగించడం చేయాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికా రుల ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజ నేయులు, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, డిపిఒ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఒ వెంకటసుబ్బయ్య, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఐ పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## వైసీపీ నేత వేణురెడ్డి అరెస్ట్.. విడుదల

**ర్యాలీ నిర్వహించిన వైసిపి శ్రేణులు**

హిందూపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి అరెస్టు చేశారు. ఆ వెంటనే పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఓ సంఘటనలో నిందితులుగా ఉన్న వైసీపీ కార్యకర్తలు లోకేష్, నవీన్ లను నడిరోడ్డుపై సంకెళ్లతో పోలీసులు నడిపించుకుని తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయం వన్ టౌన్ స్టేషన్ ఎదుట దళితుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు వేణు రెడ్డి ప్రకటించాడు. ధర్నాను భగ్నం చేసేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా వేణు రెడ్డిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు ఆసిఫ్, శివ శంకర్ రెడ్డి ని కూడా అదుపులోకి తీసుకొని పరిగి స్టేషన్‌కు తరలించారు. అనంతరం మధ్యాహ్నం వీరిని విడుదల చేశారు. తమ పార్టీ నేతను అరెస్టు చేశారన్న సమాచారం తెలుసుకొని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పరిగి స్టేషన్ కు తరలి వెళ్లారు. విడుదల అనంతరం వారంతా ర్యాలీగా పట్టణానికి బయలుదేరి వచ్చారు. కాగా దళితులపై దౌర్జన్యం నశించాలి అనే ప్ల కార్డులతో కొందరు వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి వారిని పంపించి వేశారు.

## బదిలీపై వెళుతున్న జిల్లా జడ్జిని సన్మానించిన జిల్లా ఎస్‌పి



జిల్లా జడ్జి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

బదిలీపై వెళుతున్న జిల్లా జడ్జి జి.శ్రీనివాస్‌ను జిల్లా ఎస్‌పి పి.జగదీష్ సన్మానిం చారు. జిల్లా జడ్జి బంగ్లాకు ఎస్‌పి చేరుకుని జడ్జికి పుష్పగుచ్ఛం అందచేసి శాలు వాతో సన్మానించారు. జిల్లా జడ్జిగా ఉత్తమ సేవలు అందించారని జిల్లా పోలీసు శాఖ, జిల్లా న్యాయశాఖ లు పరస్పర సహకారంతో ముం దుకెళ్లి బాధితులకు న్యాయం, నిందితులకు శిక్షలు పడటాన్ని గుర్తు చేసుకున్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



సభ్యత్వకార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని 19 ( గ్రామ పంచాయితీలకు సంబం ధించి తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్డులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, గోరంట్ల మారు తినాయుడు, ఉల్లికల్లు రంగారెడ్డి తదితరుల ఆధ్వర్యంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సభత్వ కార్డుల పంపిణీలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగినా వారికి అండగా ఉండేందుకు ఇన్సురెన్స్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలో బూత్ కమిటీ,గ్రామ కమిటీలు మండల కమిటీలు ఏర్పాటు చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి పరుశురామ్, కాయల రమణయాదవ్, అనిల్‌కుమార్, కోయగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## పోతులయ్య జాతర సందర్భంగా డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త


అనంతపురంలో పోతులయ్య జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా డ్రోన్ కెమెరాలు ఎగురవేసి పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు స్థానిక 4వ పట్టణ పోలీసులు చర్యలు చేపట్టారు.

# నెల రోజులు టైం.. మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

**- మున్సిపల్ అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం - ఆర్.అండ్.బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం - సెంట్రల్ పార్కుతో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలు వేయండి - అక్రమ కట్టడాలు గుర్తించి.. చర్యలు చేపట్టండి - వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే ఆదేశం**

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

సరిగ్గా నెల రోజుల్లోపు మున్సిపల్ స్థలాలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని..ఎక్కడికక్కడ కంచెలు ఏర్పాటు చేయాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగరంలో ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆయన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామితోపాటు ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా నగరంలోని సమస్యల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ఇందులో మున్సిపల్ స్థలాలు ఆక్రమణపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులు కచ్చితంగా వీటిపై స్పందిస్తామని చెప్పగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారించి కచ్చితంగా నెలరోజుల లోపల వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ పార్క్‌తో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలువేయాలని ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఒక్క ఫిర్యాదు కూడా ఇందుకు సంబంధించి రాకూడదన్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం ఎక్కువగా వేస్తున్నారని ఇలాంటి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరించే వాహనాలు కొన్ని కాలనీలకు వెళ్లడం లేదని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అన్ని కాలనీలకు వాహనాలు వెళ్లేలా చూడాల న్నారు. అక్రమ కట్టడా ల విషయంపై ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నా యని.. టౌన్ ప్లానింగ్ విభాగ ం అధికారులు ఏం చేస్తున్నా రని ప్రశ్నించారు. ఎక్కడెక్కడ అక్రమ కట్టడాలు ఉన్నాయన్నది వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల న్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు గుర్తించిన వెంటనే వాటి పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఉండాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఎస్ ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్, నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారులు శిరీష, మంజులమ్మ, ఎమ్ హెచ్ వో విష్ణుమూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# జాబ్ మేళాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జిల్లాలో జాబ్ మేళాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద ్కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 4వ జిల్లా నైపుణ్య కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మె ంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఏప్రిల్, మే, జూన్‌కు సంబంధించి మూడు నెలల్లో 8 జాబ్ మేళాలను నిర్వహించాల్సి వుందని, సోషల్, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, స్కిల్ డెవలప్‌మెంట్, డిఆర్‌డిఏ. ఇతర అన్ని శాఖల అధికారులు జాబ్ మేళాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లకు పరిశ్రమలను టైయప్ చేయాలని, ఉద్యోగ సౌక ర్యాల కల్పనపై కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పిఎం విశ్వకర్మ యోజన కింద శిక్షణ కార్యక్ర మాలు ఏర్పాటు చేయాల న్నారు. పిఎం విశ్వకర్మ యోజన కింద జిల్లాలో 205 బ్యాచ్‌లకు సంబ ంధించి 6,004 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడం జరగగా, 111 మందికి శిక్షణ కొనసాగు తోంద న్నారు. విశ్వకర్మ పథకంపై డిఎస్‌డిఒ, జిఎం డిఐసి పూర్తిగా దృష్టి పెట్టాలని, శిక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనుండగా, ఇందుకు సంబంధి ంచిన పనులను వేగంగా చేపట్టాల న్నారు. అనంతరం 2025-26 సంవత్స రంలో మొదటి క్వార్టర్ జాబ్ మేళా క్యాలెండర్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతపురం అర్బన్‌కు సంబంధించి ఏప్రిల్ 25న, రాప్తాడు నియోజక వర్గానికి సంబంధించి మే 2న, కళ్యాణదుర్గం నియోజక వర్గానికి సంబంధించి మే 16న,, రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధి ంచి మే 23న, గుంతకల్లు నియోజకవర్గం సంబంధించి మే 30, తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి జూన్ 6, శింగనమల నియోజక వర్గానికి సంబంధించి జూన్ 13న, ఉరవకొండ నియోజకవర్గంకు సంబంధించి జూన్ 27వ తేదీన జాబ్ మేళాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, జెఎన్‌టియు ప్లేస్మెంట్ సిఈఓ శ్రీనివాసులు, ఎస్‌కెయు అధికారి డాక్టర్ సిహెచ్.కృష్ణ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసయాదవ్, ఎస్‌సి కార్పోరేషన్ ఇడి రాధిక, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కళ్యాణి, లేబర్ అసిస్టెంట్ కమీషనర్ రమాదేవి, ప్రభుత్వ ఐటిఐ బాయ్స్ ప్రిన్సిపాల్ రామమూర్తి, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, అయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

# డిసెంబర్ నాటికి సర్జికల్ విభాగం పూర్తి

**- ఆసుపత్రిలో రోజు 90 నుంచి 100 శస్త్ర చికిత్సలు**

**- అనంతపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.కెవిఎస్.వెంకటేశ్వరరావు వెల్లడి**

అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అనుబంధంగా ఆసుపత్రికి ఎదురుగా నిర్మిస్తున్న సర్జికల్ స్పెషాలిటీ వార్డు భవనాలు డిసెంబర్ నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉందని, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కెవిఎస్. వెంకటేశ్వరరావు వెల్లడించారు. సర్జికల్ స్పెషాలిటీ వార్డు నూతన విభాగం భవనాలు పూర్తి అయితే ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న శస్త్ర చికిత్స విభాగాలన్నీ అక్కడికి మార్చడం జరుగుతుందని, తద్వారా రోగులకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు విశాల మైన పరిసర ప్రాంతాల్లో చికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఏర్పడుతుందని, అందులోభాగంగా నిర్మాణం త్వరితగతిన నిర్మా ణాలను చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ఆయన తెలిపారు. ఆయన ప్రభాతవార్త ప్రతినిధికి వచ్చిన ఇంటర్వ్యూలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్‌గా 2023 సంవత్సరం జూన్‌లో చేరానన్నారు. గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వివిధ ఆరోగ్య పథకాలను ప్రజ లను అందించేందుకు ఆరోగ్య సదుపాయాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెమి ప్రోగ్రామ్ కింద దాదాపు 40వేలు విలువ చేసే ఇంజెక్షన్లను, గుండె జబ్బుల రోగులకు వేస్తున్నట్లు ఈ ఇంజక్షన్ల ను జిల్లా టీచింగ్ ఆసుపత్రిలో కార్డియాలజీ, మెడిసిన్ విభాగం అధిపతుల ఆధ్వర్యంలో రోగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు దాదాపు 90 నుంచి 100 వరకు వివిధ విభాగాలకు చెందిన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే క్యాన్సర్‌ను త్వరగా గుర్తించడాని కి వారానికి రెండు రోజుల పాటు ప్రత్యేక ఓపిని కూడా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజల్లో బిపి, రక్తపోటు, మధుమేహం, పోషక విలువల గురించి రోగులను జాగృతం చేస్తున్నామని వారానికి రెండు రోజుల పాటు ప్రత్యేక ఓపి సదుపాయాన్ని కల్పిస్తున్నా మన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద రోగులందరికీ కార్డులు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో రోగులు ఏ ఆసుపత్రికి వెళ్లి అయినా చికిత్స చేయించుకునేందుకు రోగులకు సంబంధించి ఫ్రీ డేటాలబి స్తుందన్నారు. ఇందుకోసం ఆయుష్మాన్ భారత్ ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి ఆఫీసులో త్వరలో ఎన్‌సిఎస్ బ్లాక్‌ను కూడా నిర్మిస్తామన్నారు. గత వారం ప్రారంభించిన మదర్స్ మిల్క్ బ్యాంకుతోపాటు ఇతర కార్యక్రమాలను కూడా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద వివిధ కంపెనీల ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ కెవిఎస్.వెంక టేశ్వరరావు తెలిపారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి 2,200 నుంచి 2,500 వరకు ఔట్‌పేషంట్లు వస్తారని, 1200 వరకు ఇన్‌పేషంట్లు వస్తారని ఆయన తెలిపారు.



డా.కెవిఎస్.వెంకటేశ్వరరావు

## సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

సత్యసాయి మహా సమాధిని అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి విచ్చేసి సాయి కుల్వంత్ సభ మండపంలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెంట్రల్ ట్రస్ట్ కార్యకలాపాలు, సేవా కార్యక్రమాల, సత్యసాయి శత జయంతి వేడుకల గురించి రత్నాకర్ తో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను కలవడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, వాల్మీ కి సోదరులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సత్యసాయి చిత్రపటంతో,పూల హారాలతో, దృశ్యాలువాలతో ఘనంగా ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, పట్టణ టిడిపి కన్వీనర్ రామాం జనేయులు, వీ రామచంద్ర, బేకరీ గంగాద్రి, శ్రీరాములు, రాము, శంకర తదితర నాయకులు పాల్గొన్నారు.



సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహకరిస్తున్న టిడిపి నాయకులు .



రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత ఎంపీ అంబికా

# 49,50వ డివిజన్ ఖాజీగా షేక్ నూర్ మహ్మద్ నియామకం

**- ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం, కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీలు - ఎమ్మెల్యే సహకారం మరువలేనన్న నూర్ మహ్మద్ - ఎన్నికల ముందు ఇచ్చి హామీని నిలబెట్టుకున్నారన్న నూర్**

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని 49, 50వ డివిజన్ల ఖాజీగా షేక్ నూర్ మహమ్మద్ నియమితులయ్యారు. ఎన్నికల ముందు అర్హులైన ఇమామ్‌లకు ఖాజీలుగా అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఖాజీగా నూర్ మహ్మద్‌కు ఎమ్మెల్యే ప్రతిపాదించారు. ఈ మేర కు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఖాజీగా నూర్ మహమ్మద్ నేటి నుంచి పదేళ్లపాటు కొనసాగనున్నారు. ఈ నేపథ్యంలో నూతన ఖాజీ నూర్ మహ్మద్‌తో పాటు 49, 50 డివిజన్ కు చెందిన మైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకరాన్ని ఎప్పటికీ మరులేనని ఈ సందర్భంగా నూర్ మహమ్మద్ అన్నారు. కచ్చితంగా తన బాధ్యతను నియమ నిబంధనల ప్రకారం నెరవేరుస్తానని ఖాజీ నూర్ మహ్మద్ అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మైనార్టీ ల్లో పేదరికం తగ్గించాలన్నది మా లక్ష్యం అన్నారు. ఖాజీగా ముస్లిం మైనార్టీలకు మంచి సేవలందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, జాఫర్ ఖాన్, బాబా జమాలుద్దీన్, హాసిఫుద్దీన్, బదురుద్దీన్, మాబు, హజ్మతుల్లా, ఫర్హాన్, ఇమ్రాన్ ఖాన్, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



షేక్ నూర్ మహ్మద్‌ను సన్మానిస్తున్న మైనార్టీ సిబ్బంది